

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | మంగళవారం 20 అక్టోబర్ 2026 | సంపుటి : 01, సంచిక : 30 | పేజీలు : 04, వెల రూ.2

స్థానిక ఎన్నికల్లో కేంద్ర బలగాల మోహరింపుపై వైసీపీకి ఎదురుదెబ్బ..



సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్

ఏపీలో పరిస్థితులు పశ్చిమబెంగాల్‌లా లేవని వాదించిన ప్రభుత్వం

రాష్ట్ర పోలీసులతోనే ఎన్నికల భద్రత

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతిభద్రతల కోసం కేంద్ర పారామిలిటరీ బలగాలను మోహరించాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌కు హైకోర్టులో మరోసారి చుక్కెదురైంది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ వైసీపీ వేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ ఈరోజు కొట్టివేసింది. స్థానిక ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించడానికి కేంద్ర బలగాలు అవసరమని... రాష్ట్ర పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ మిగతా..2లో

కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక



నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్

లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక

మేడిగడ్డను చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచన

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నవంబర్ నెలాఖరు నాటికి ప్రాణహిత నీటిని మళ్లించేందుకు వెంటనే కాఫర్‌డ్యామ్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కరవు పరిస్థితుల్లోనూ అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. మేడిగడ్డను ఒక భూతంగా చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచించారు. మిగతా..2లో

22,800కు పైగా నామినేషన్లు ప్రజాస్వామ్య ఎన్నికలకు ఇవే నిదర్శనం



- ఏపీలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరుగుతున్నాయనటానికి పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 22,800కు పైగా నామినేషన్లు దాఖలవడమే నిదర్శనమని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు.

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరుగుతున్నాయనడానికి పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 22,800కు పైగా నామినేషన్లు దాఖలు కావడమే నిదర్శనమని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. అన్ని పార్టీల నుంచి, అన్ని వర్గాల నుంచి, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతం నుంచి అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచేందుకు ముందుకొచ్చారని తెలిపారు. ఒక్క ఓటు కూడా పడకముందే ఎన్నికలపై ఆరోపణలు చేసేవారు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఎన్నికల్లో గెలుపోటములు నిర్ణయించేది మీడియా సమావేశాలు కాదని, ప్రజాక్షేత్రమేనని జగన్ కు కౌంటర్ ఇచ్చారు. ప్రజల వద్దకు వెళ్లాలని, అంతిమంగా ప్రజలే తీర్పు ఇస్తారని లోకేశ్ వెల్లడించారు.

స్థానిక సంస్థల్లోనూ కూటమికి జై కొట్టండి

- ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి మూడు రెట్ల వేగంతో సాగుతుందని హామీ
- అభ్యర్థుల ఎంపికలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 63.6 శాతం స్థానాలు కేటాయింపు
- విద్వాంసులకు, విధ్వంసకారులకు మధ్య జరుగుతున్న పోరు ఈ ఎన్నికలు
- గత ప్రభుత్వ హయాంలోని అరాచకాలపై వీడియోలను ప్రదర్శించిన ముఖ్యమంత్రి



అమరావతి: సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమికి పట్టం కడితే, కేంద్రం, రాష్ట్రం, స్థానిక ప్రభుత్వాల కలయికతో 'ట్రిపుల్ ఇంజన్' వేగంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. మిగతా..2లో

రోడ్డు ధ్వంసం చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టండి.. నష్టాన్ని వారి నుంచే వసూలు చేయండి



- ★ తిరుపతి జిల్లాలో కొత్తగా వేసిన రోడ్డును ధ్వంసం చేసిన ఘటన
- ★ వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదుకు పవన్ ఆదేశం
- ★ నష్టాన్ని నిందితుల నుంచే వసూలు చేయాలని అధికారులకు సూచన
- ★ ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం క్షమించరాని నేరమన్న డిప్యూటీ సీఎం
- ★ 'పల్లె పండుగ 3.0' కింద వారం క్రితమే రోడ్డు నిర్మాణం

ఓటర్ల జాబితాతో బీజేపీ కుట్ర

అఖిలేశ్ యాదవ్



- దొంగ ఓట్లను చేర్పిస్తూ, ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారని అఖిలేశ్ విమర్శ
- పోలింగ్ బూత్‌ల వద్ద కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు
- మోసం, నిజాయతీ లేకపోవడాన్నే బీజేపీ తన బలంగా భావిస్తుందని వ్యాఖ్య

ఢిల్లీ : సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు

గందరగోళాన్ని ఎన్నికల సంఘమే పరిష్కరించాలి

- ఎస్ఐఆర్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ మండిపడింది.
- ఢిల్లీలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి ఓట్లను అక్రమంగా తొలగించారని విమర్శించింది.



ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి ఓట్లను అక్రమంగా తొలగించారని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ గందరగోళాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదేనని, ఓటర్ల కోసం శిబిరాలు నిర్వహిస్తున్న పౌర సమాజానిది (సివిల్ సొసైటీ) కాదని విమర్శించింది. ఢిల్లీలోని రెండు పోలింగ్ బూత్‌లలో దాదాపు 100 మంది ఓటర్లను గైర్హాజరు, బదిలీ, మరణించడం, మిగతా..2లో

ఈ వారం దక్షిణాదిలో దంచికొట్టనున్న వర్షాలు

ఏపీ, తెలంగాణలో ఎలా ఉంటుందంటే?

- దేశంలో అన్ని ప్రాంతాల వాతావరణ పరిస్థితులను ఐఎండీ అంచనా వేసింది.
- ఉత్తర, మధ్య భారతదేశంలో ఈ వారం వాతావరణం పొడిగా ఉంటుందని పేర్కొంది.
- దక్షిణాది రాష్ట్రాల్లో వర్షం పడుతుందని తెలిపింది.



ఢిల్లీ : బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను ఆవర్తనం, అరేబియా మహా సముద్రంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావం కారణంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. అక్టోబర్ 24 వరకు కేరళ, మాహే, లక్షద్వీప్, దక్షిణ కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాలలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణలో కూడా అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని తెలిపింది. అలాగే ఆ సమయంలో గంటకు 30-50 కిలోమీటర్ల వేగంతో మిగతా..2లో

50 డిగ్రీలకు చేరనున్న ఎండలు గోదావరి నీటి నిల్వపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన



- సూపర్ ఎల్‌నినోతో ఎండలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తుమ్మల వ్యాఖ్య
- వర్షాలు తగ్గితే భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం
- గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం చర్యలు
- దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం
- భద్రాద్రి జిల్లా అమ్మగారిపల్లి వద్ద ఆనకట్టను మంత్రి పరిశీలన

హైదరాబాద్: తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని

కరవు, ఎల్ నినో ఎఫెక్ట్.. రంగంలోకి దిగిన టీజీ ప్రభుత్వం,

ఆరుగురు మంత్రులతో కమిటీ

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కమిటీ చైర్మన్ బాధ్యతలు
- కమిటీలో మొత్తం ఆరుగురు మంత్రులకు చోటు
- కరవు పరిస్థితులను పర్యవేక్షించి ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్న కమిటీ



హైదరాబాద్: రాష్ట్రంలో నెలకొన్న కరవు, ఎల్ నినో పరిస్థితులను సమీక్షించి, నివారణ చర్యలు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సభ్యులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితుడిగా వ్యవహరించనుండగా, ప్రణాళికా శాఖ కార్యదర్శి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా కరవు పరిస్థితులను ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. సంబంధిత శాఖలకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలకు ప్రాధాన్యత ఇవ్వనుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేస్తుంది. నైరుతి రుతుపవనాల సమయంలో రాష్ట్రంలో 17 శాతం వర్షపాతం తక్కువగా నమోదు కావడంతో అనేక మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్న విషయం తెలిసిందే.

భూ వివాదాల శాశ్వత పరిష్కారమే

ప్రభుత్వ లక్ష్యం



- రాష్ట్రంలో భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.
- సోమవారం సచివాలయంలో భూ భారతి, రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

మొదటి పేజి తరువాయి

స్థానిక ఎన్నికల్లో కేంద్ర బలగాల మోహరింపుపై వైసీపీకి ఎదురుదెబ్బ.. పిటిషన్ కొట్టేసిన హైకోర్టు

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి తొలుత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన సింగిల్ జడ్జి, అక్టోబర్ 16న దానిని కొట్టివేశారు. ఈ తీర్పును సవాలు చేస్తూ వైసీపీ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. విచారణ సందర్భంగా, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లోని పరిస్థితులతో ఏపీని పోల్చలేమని, ఇక్కడ పారామిలిటరీ బలగాల అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం వాదించింది. ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి కేంద్ర బలగాలను మోహరించేంత తీవ్రంగా లేదని అభిప్రాయపడింది. సింగిల్ జడ్జి తీర్పును సమర్థిస్తూ డివిజన్ బెంచ్ కూడా అప్పీల్‌ను తోసిపుచ్చడంతో, స్థానిక ఎన్నికల భద్రత బాధ్యతలను రాష్ట్ర పోలీసులే నిర్వర్తించనున్నారు. దీంతో ఈ అంశంపై వైసీపీ చేసిన న్యాయపోరాటానికి నిరాశే ఎదురైంది.

భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్, అక్టోబర్19: రాష్ట్రంలో భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో భూ భారతి, రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణంతోపాటు సేవల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. 34 నెలల్లో 12,40,366 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసినట్లు వివరించారు. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 5,68,858 పాస్ పుస్తకాలు పంపిణీ చేశామని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రీ - సర్వేతో పరిష్కారమని పేర్కొన్నారు. సాగుదారులను గుర్తించి చట్టబద్ధమైన భూ హక్కుల కల్పన చేస్తున్నామని అన్నారు. నారాయణ పురంలో 906 మంది రైతులకు 1,600 ఎకరాలకు పైగా భూహక్కులు కల్పించామని సోదాహరణంగా వివరించారు. సూర్యాపేట జిల్లాలోని 15 గ్రామాల్లో 2,400 మంది రైతులకు 3,450 ఎకరాలకు పట్టాలు అందించామని తెలిపారు. పాస్ పుస్తకాలతో రైతులకు బ్యాంకు రుణాలు, రైతు భరోసా సహా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో రీ-సర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. భూ హక్కుల కోసం ఎదురుచూస్తున్న రైతులకు న్యాయం చేయాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

ఓటర్ల జాబితాతో బీజేపీ కుట్ర: అఖిలేశ్ యాదవ్

బీజేపీ కుట్రపూరితంగా ఓటర్ల జాబితాను తారుమారు చేస్తోందని, దొంగ ఓట్లను చేర్పించడంతో పాటు ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్లను తొలగిస్తోందని ఆయన విమర్శించారు. లక్నోలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పోలింగ్ బూత్‌ల వద్ద పార్టీ కార్యకర్తలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అవకతవకలు గుర్తిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. "మోసం, నిజాయతీ లేకపోవడాన్నే బీజేపీ తన బలంగా భావిస్తుంది. అందుకే ఇలాంటి కుట్రలకు పాల్పడుతోంది" అని అఖిలేశ్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రకటించిన తర్వాత అఖిలేశ్ ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవలే వేల కోట్లు ఖర్చుపెట్టి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పూర్తి చేసిన తర్వాత, మళ్లీ ఇప్పుడు అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం బీజేపీకి అనుకూలంగా జాబితాను మార్చేందుకేనని ఆయన ఆరోపించారు.

కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక

తమ పార్టీ కేవలం విమర్శించడానికే పరిమితం కాలేదని, ప్రభుత్వానికి పరిష్కార మార్గాలు కూడా సూచిస్తోందని తెలిపారు. టీవీల్లో కనిపించడం కోసం కాకుండా, ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలనే ఉద్దేశంతోనే తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ సూచనలను సీరియస్‌గా తీసుకుని రైతుల ప్రయోజనాల కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

భారత్ ఫ్రాన్స్ కాదు- బంగ్లాదేశ్ అంతకన్నా కాదు
మా డిమాండ్ స్వేచ్ఛాయుత ఎన్నికలే: శశి థరూర్

పాలన మార్పు కుట్ర ఆరోపణలను కాంగ్రెస్ ఖండించింది. నిరసనలు, అల్లర్ల మధ్య తేడాను గుర్తించాలన్న కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు



భారత్‌లో పాలన మార్పు కోసం కుట్ర జరుగుతోందన్న ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. బంగ్లాదేశ్, ఫ్రాన్స్‌లో చోటుచేసుకున్న పరిణామాలతో భారత్‌లోని నిరసనలను పోల్చడం సరికాదని స్పష్టం చేసింది. దేశంలో ప్రతిపక్షాలు శాంతియుత నిరసనలనే విశ్వసిస్తాయని, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ వెల్లడించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించడంపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని తెలిపారు. మరోవైపు, భారత్‌లోనూ ఫ్రాన్స్, బంగ్లాదేశ్ తరహా పరిణామాలకు కుట్ర జరిగిందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించడంపై ఈ విధంగా స్పందించారు. భారత్‌లో జరుగుతున్న నిరసనలను ఫ్రాన్స్, బంగ్లాదేశ్‌లోని పరిణామాలతో పోల్చడాన్ని శశి థరూర్ తప్పుబట్టారు. భారత్ ఆ రెండు దేశాల్లాంటిది కాదని స్పష్టం చేశారు. ఫ్రాన్స్‌లో జరిగిన హింసాత్మక ఘటనలను తాము ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించబోమని తెలిపారు. బస్సులు, పోలీస్ స్టేషన్లకు నిప్పు పెట్టడం వంటి చర్యలకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వదని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు శాంతియుత నిరసనలకే ప్రాధాన్యం ఇస్తాయని చెప్పారు. తాను కూడా అటువంటి నిరసనల్లోనే పాల్గొన్నానని, ప్రజాస్వామ్యబద్ధంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడమే ప్రతిపక్షాల ఉద్దేశమని వివరించారు. హింసకు పాల్పడటం, ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడం తమ విధానం కాదని స్పష్టం చేశారు.

'ఎన్నికల్లో పారదర్శకతే లక్ష్యం'

భారత్‌లో ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయన్న ఆరోపణలను థరూర్ తోసిపుచ్చారు. 'రెజీమ్ ఛేంజ్' అనే పదాన్ని వక్రీకరించి రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని వ్యాఖ్యానించారు. తమ పోరాటం ప్రభుత్వాన్ని అక్రమంగా తొలగించడం కోసం కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడటమే లక్ష్యమని వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించడం ఆందోళన కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయని తెలిపారు. ఈ ప్రక్రియను సమీక్షించి, అన్యాయంగా తొలగించిన పేర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఓటర్ల జాబితాల తయారీలో పారదర్శకత తప్పనిసరి అని కాంగ్రెస్ అభిప్రాయపడుతోంది. ఈ అంశాన్ని రాజ్యాంగపరమైన సమస్యగా చూడాలని థరూర్ పేర్కొన్నారు. దీనిని ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నంగా చిత్రీకరించడం సరికాదని స్పష్టం చేశారు.

భారత్-యూరప్ పోలిక సరికాదు: పవన్ ఖేడా

కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు పవన్ ఖేడా కూడా భారత్‌లోని నిరసనలను యూరప్‌లో జరిగిన ఆందోళనలతో పోల్చడాన్ని తప్పుబట్టారు. భారత్, యూరప్‌లలోని పరిస్థితులను ఒకే గాటన కట్టలేమని వ్యాఖ్యానించారు. యూరప్‌లోని నిరసనలను ముస్లింలకు సంబంధించిన సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ముస్లింలను హింసాత్మకులుగా, తీవ్రవాదులుగా, అనాగరికులుగా చూపించే కథనాలను ప్రోత్సహించడం ప్రమాదకరమని ఖేరా పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారం ద్వారా భారత్‌లోనూ ముస్లింలను లక్ష్యంగా చేసుకునే వాతావరణాన్ని సృష్టిస్తున్నారని విమర్శించారు. భారత్‌లో గతంలో జరిగిన కొన్ని నిరసనల సందర్భంగా మతపరమైన ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరిగాయని ఆయన ఆరోపించారు. సంఘ్ పరివార్‌కు చెందిన కొందరు వ్యక్తులు ముస్లింల వేషధారణలో కనిపిస్తూ అల్లర్లు రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు, ఫ్రాన్స్‌లో అల్లర్లు, విధ్వంసం, దోపిడీ చోటుచేసుకున్న తరహాలోనే భారత్‌లోనూ కుట్రకు ప్రయత్నాలు జరిగాయని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. భారత్‌లో యువతను రెచ్చగొట్టి వీధుల్లో హింసను ప్రేరేపించేందుకు దేశ వ్యతిరేక శక్తులు, కొందరు రాజకీయ నాయకులు కలిసి ప్రయత్నించారని ఆయన పేర్కొన్నారు. అయితే, భారత్‌లో ప్రభుత్వ మార్పు ఎన్నికల ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియకు విరుద్ధంగా ఇతర మార్గాల్లో అధికార మార్పిడికి ప్రయత్నించడం సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. జార్జ్ సోరోస్ పేరును ప్రస్తావిస్తూ కూడా ఆయన విమర్శలు చేశారు.

రోడ్డు ధ్వంసం చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టండి.. నష్టాన్ని వారి నుంచే వసూలు చేయండి

మొదటి పేజి తరువాయి



అమరావతి: ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, వారిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా, పుల్లంపేట మండలం అనంతసముద్రం-పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య కొత్తగా నిర్మించిన రోడ్డును వైసీపీ నేత ధ్వంసం చేసిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని, ధ్వంసమైన రోడ్డుకు అయిన ఖర్చును వారి నుంచే వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా వారం రోజుల క్రితమే రూ.4.75 కోట్ల వ్యయంతో ఈ గ్రావెల్ రోడ్డును నిర్మించారు. అయితే, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి అనే వ్యక్తి, వెంకటసుబ్బారెడ్డి అనే మరో వ్యక్తి సహాయంతో ట్రాక్టర్‌తో రోడ్డును దున్ని సుమారు 100 మీటర్ల మేర ధ్వంసం చేశారు. గ్రామస్థులు అందించిన సమాచారంతో అధికారులు ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సోమవారం ఈ విషయంపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని ఆయన అన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ధ్వంసం వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసి, నిందితులపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించి ఆ మొత్తాన్ని వారి నుంచే రాబట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడిన వ్యక్తులతో పాటు వారి వెనుక ఉన్న శక్తులను కూడా చట్టం ముందు నిలబెట్టాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. నిందితులను ఈరోజు సాయంత్రంలోగా అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని అధికారులు ఉప డిప్యూటీ సీఎంకు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే వారి వివరాలను ప్రజలందరికీ తెలిసేలా బహిర్గతం చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

గందరగోళాన్ని ఎన్నికల సంఘమే పరిష్కరించాలి : కాంగ్రెస్

మొదటి పేజి తరువాయి



నకిలీ కేటగిరీల కింద తప్పుగా తొలగించారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఒక మీడియా నివేదికను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ క్రమంలో ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న తీరు, కేంద్రం, ఎన్నికల సంఘం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "దిల్లీలో ఈ వినాశకరమైన ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జరిగిన ఓట్ల తొలగింపులలో అత్యధిక శాతం ఏఎస్ఎస్‌డీ కేటగిరీల కిందనే జరిగాయి. అంటే గైర్హాజరు, బదిలీ, మరణం, నకిలీ ఓట్లు అన్నమాట. బీజేపీ, దాని అనధికార ప్రతినిధులు దీనిని ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడం అని చెప్పుకుంటూ ఎస్ఐఆర్‌ను సమర్థించుకుంటున్నారు. కానీ దిల్లీలోని పౌర సమాజ సంస్థలు నిర్వహించిన ఒక పబ్లిక్ ఆడిట్ నిర్ధారణ పేరుతో విస్తృతంగా జరుగుతున్న తప్పుడు తొలగింపులను బట్టబయలు చేసింది. కేవలం 2 పోలింగ్ బూత్‌లలోనే నిర్ధారణ కింద తప్పుగా తొలగించిన కనీసం 100 మంది ఓటర్లను వారు కనుగొన్నారు. వీరిలో అత్యధికులు బదిలీ లేదా గైర్హాజరు కేటగిరీలకు చెందినవారే. దేశవ్యాప్తంగా కేవలం ఈ రెండు కేటగిరీలలోనే 9 కోట్లకు పైగా ఓటర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించారు. వీరిలో ఎంతమంది నిజమైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయారో?"

జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

'ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే ఆపేయాలి'

ఎస్ఐఆర్ సమయంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా నిర్వహించాల్సిన ఇంటింటి పర్యటనల వాస్తవాలను ఇటువంటి అవకతవకలు బయటపెట్టాయని జైరాం రమేశ్ ఆరోపించారు. అక్రమంగా తొలిగించిన ఓటర్లను మళ్లీ ఓటర్ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. " కేంద్ర ఎన్నికల సంఘం నష్ట నివారణ చర్యల్లో భాగంగా తన వివిధ పత్రికా ప్రకటనలలో హామీ ఇచ్చిన ప్రత్యేక శిబిరాలు, బీఎల్ఓల ఇంటింటి సందర్శనల అసలు రూపాన్ని ఈ నివేదికలు బయటపెడుతున్నాయి. ఓటు కోల్పోయిన చాలా మందికి ఈ శిబిరాల గురించి తెలియదు. అలాగే వారిని బూత్ స్థాయి అధికారులు కూడా సంప్రదించలేదు. తమ వినాశకరమైన ఎస్ఐఆర్ వల్ల ఏర్పడిన గందరగోళాన్ని పౌర సమాజం కాకుండా, స్వయంగా ఎన్నికల సంఘమే పరిష్కరించాలి. చట్టవిరుద్ధమైన, రాజ్యాంగ విరుద్ధమైన ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి. అక్రమంగా తొలగించిన ఓటర్లందరినీ తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చాలి. " అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

దేశాన్ని కుదిపేస్తోన్న ఎస్ఐఆర్, ఓట్ చోరీ అంశం

కాగా, ఓట్ చోరీ అంశం, ఎస్ఐఆర్ ప్రక్రియ యావత్ దేశాన్ని కుదిపేస్తోంది. ఎస్ఐఆర్‌లో అక్రమాలకు పాల్పడినందుకుగానూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ సహా విపక్షాలు, కార్యకర్తలు జనతా పార్టీ గత కొద్ది రోజులుగా గళమెత్తుతున్నాయి. దేశ రాజధాని దిల్లీలో నిరసనలు చేపట్టాయి. ఆదివారం నాడు గోవాలో జరిగిన ర్యాలీలో ఓట్ చోరీ, ఎస్ఐఆర్ ప్రక్రియపై లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో ఓట్ల చోరీ ప్రణాళికను రూపొందించింది ప్రధాని మోదీ అని, తెరవెనుక ఆయన రచించిన ప్రణాళికను అమిత్ షా కార్యరూపంలోకి తీసుకొచ్చారని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అమలు చేశారని ఆరోపించారు. ప్రస్తుతం ఈ ముగ్గురూ నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారని అన్నారు. ఓట్ల చోరీకి వారు తగిన మూల్యం చెల్లించుకుంటారని ధ్వజమెత్తారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్‌లను వదిలిపెట్టేది లేదన్నారు.

50 డిగ్రీలకు చేరనున్న ఎండలు? గోదావరి నీటి నిల్వపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమ్మగారిపల్లి వద్ద గోదావరి ఆనకట్టను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని చెప్పారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు. వర్షాలు తగ్గి భూగర్భజలాలు పడిపోయే పరిస్థితి ఏర్పడితే వ్యవసాయంతో పాటు తాగునీటి సరఫరాపైనా ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. నీటి లభ్యత తగ్గితే విద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని తుమ్మల సూచించారు. నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి కష్టాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. గోదావరి నీటిని నిల్వ చేసే ప్రయత్నాల్లో భాగంగా దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేసే పనులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

స్థానిక సంస్థల్లోనూ కూటమికి జై కొట్టండి: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ప్రజాస్వామ్య పునాదులను మరింత పటిష్ఠం చేసేలా ఈ ఎన్నికల ఫలితాలు ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికలతో క్షేత్రస్థాయిలో నాయకత్వం బలపడుతుందని, అందుకే సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో అభ్యర్థుల ఎంపికలో ఎన్నడూ లేనంత కసరత్తు చేస్తున్నామని వివరించారు. పట్టణ స్థానిక ఎన్నికల్లో మాదిరిగానే గ్రామీణ ఎన్నికల్లోనూ ఇదే స్థాయిలో కసరత్తు చేస్తామన్నారు. 'ఆయారాం గయారాం' సంస్కృతికి స్వస్తి పలుకుతూ, మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానాన్ని తీసుకొచ్చామని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభీష్టానికి ప్రాధాన్యతనిస్తూ, సామాజిక పునరేకీకరణ (సోషల్ రీ-ఇంజనీరింగ్) చేపట్టామని చెప్పారు. ఇందులో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు 63.6 శాతం స్థానాలు కేటాయించామని, ఒక్క బీసీలకే 35 శాతానికి పైగా సీట్లు ఇచ్చి పెద్దపీట వేశామని వెల్లడించారు. విద్యావంతులు, యువత, మహిళలు, పార్టీకి సేవలందించిన వారికే టికెట్లు ఇచ్చామని, ప్రతి మేయర్ స్థానాన్ని ఒక్కో సామాజిక వర్గానికి కేటాయించామని చంద్రబాబు పేర్కొన్నారు.

చెప్పాం.. చేస్తున్నాం..

2024 సార్వత్రిక ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్‌తో కలిసి ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా సామాజిక భద్రత పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని, ఇది అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమమని కొనియాడారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేస్తున్నామని, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం-2.0 వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. విశాఖ, విజయవాడల్లో సంపూర్ణ హక్కులతో ఇళ్ల పట్టాలు, 'రాజముద్ర'తో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, డేటా సెంటర్ల నుంచి డిఫెన్స్ ప్రాజెక్టుల వరకు భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. 2029 నాటికి 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, గోదావరి-కావేరి అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

విద్యావంతులకు, గంజాయి బ్యాచ్‌కు మధ్య పోటీ

ఈ స్థానిక ఎన్నికలు విద్యావంతులకు, గంజాయి బ్యాచ్‌కు మధ్య జరుగుతున్న పోటీ అని చంద్రబాబు అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ అజెండా అయితే, హింసను ప్రేరేపించడమే 'గొడ్డలి పార్టీ' విధానమని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడినా ఆ పార్టీకి బుద్ధి రాలేదని, స్థానిక ఎన్నికల్లోనూ విధ్వంసానికే ప్రాధాన్యత ఇస్తోందని మండిపడ్డారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు తన అవినీతి, అక్రమాల నుంచి రక్షణ పొందేందుకే 'జెన్-జీ' అంటున్నారని, వారిని పావులుగా వాడుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. "గొడ్డలి పార్టీ చేసిన అకృత్యాల నుంచి జెన్-జీ కాపాడాలా?" అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో నాటి అక్రమాలను ప్రశ్నించిన ఎస్ఈసీపైనే ఎదురుదాడి చేసి, ఆయన ప్రాణరక్షణ కోసం కేంద్రాన్ని ఆశ్రయించే దుస్థితి కల్పించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో భూములను దోపిడీ చేయాలని చూశారని, ప్రజల ఆస్తులపై నాటి సీఎం తన బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. దేవాలయాలను అపవిత్రం చేసి, కల్తీ ప్రసాదాలు తయారు చేయించారని, ప్రస్తుతం తాము పవిత్ర వాతావరణాన్ని నెలకొల్పుతున్నామని చెప్పారు.

ఈ వారం దక్షిణాదిలో దంచికొట్టనున్న వర్షాలు- ఏపీ, తెలంగాణలో ఎలా ఉంటుందంటే?

మొదటి పేజి తరువాయి



ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించింది. కోస్తాంధ్ర, యానాం, రాయలసీమ ప్రాంతాలలో బలమైన ఉపరితల గాలులు వీస్తాయని చెప్పింది. దేశవ్యాప్తంగా ఉన్న వాతావరణ పరిస్థితులను ఐఎండీ సోమవారం అంచనా వేసింది.

దిల్లీ పరిసర రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితులు


వాయువ్య, మధ్య, తూర్పు, ఈశాన్య, ఉత్తర భారతదేశంలో ఈ వారం మొత్తం పొడి, స్థిరమైన వాతావరణం ఉంటుందని ఐఎండీ అంచనా వేసింది. ఇది బహిరంగ పండగ కార్యక్రమాలకు అనుమైన పరిస్థితులను అందిస్తుందని అభిప్రాయపడింది. హరియాణా, చండీగఢ్, దిల్లీలో పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని స్పష్టం చేసింది. తద్వారా బహిరంగ వేడుకలు, ఫుడ్ స్టాల్స్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశం లేదని వెల్లడించింది. ఆయా ప్రాంతాల్లో ఎండ కారణంగా పగటిపూట ఉష్ణోగ్రతలు 31°జ నుంచి 34°జ మధ్య ఉంటాయని పేర్కొంది. అయితే సాయంత్రం సమయానికి వాతావరణం చల్లబడుతుందని వివరించింది. రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఆహ్లాదకరమైన 18°జ-20°జ పరిధికి పడిపోతాయని చెప్పింది. దిల్లీలో వాయు నాణ్యత సూచీ 135గా ఉందని, ఛావ్లా (210), చాందినీ చౌక్ (209), ఆర్కే పురం (207) వంటి రద్దీగా ఉండే ప్రాంతాలు పేలవమైన (ఆరెంజ్) కేటగిరీలోకి పడిపోయాయని వెల్లడించింది.

ఐఎండీ అంచనా ప్రకారం

ఉత్తరాదిన ఉన్న పొడి వాతావరణ పరిస్థితులకు భిన్నంగా దక్షిణాదిలో వర్షాలు దంచికొట్టనున్నాయి. అక్టోబర్ 24 వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కేరళ, దక్షిణ కర్ణాటక ప్రాంతాలలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ

క్రీడలతోనే శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం

ఘనంగా ఆకుతోటపల్లి ప్రీమియర్ లీగ్--సీజన్ 2 క్రికెట్ పోటీలు



అనంతపురం, దరువు న్యూస్: యువత మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సీనియర్ పాత్రికేయులు పిలుపునిచ్చారు. దసరా సెలవులను సద్వినియోగం చేసుకుంటూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఆకుతోటపల్లి యువత ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మైదానంలో నిర్వహిస్తున్న 'ఆకుతోటపల్లి ప్రీమియర్ లీగ్--సీజన్ 2' క్రికెట్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మూడో రోజు ఆకుతోటపల్లి హంటర్స్, ఆకుతోటపల్లి వారియర్స్ జట్ల మధ్య మ్యాచ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు ఆనంద్ కుమార్, ఆంధ్రప్రభ రిపోర్టర్ శ్రీనివాసులు, చిన్న పత్రికల సంక్షేమ సంఘం జిల్లా ఉమ్మడి అధ్యక్షుడు ఓబులంపల్లి రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆనంద్ కుమార్ టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు పవన్ స్వామి స్పాన్స-ర్‌షిప్‌తో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ జ్ఞాపికలను అందజేస్తున్నారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తున్న నిర్వాహకులను పలువురు అభినందించారు.

రాయల్ నగర్‌లో మేయర్ అభ్యర్థి సి.రమేష్ కు ఈడిగ కులస్తుల ఘన స్వాగతం..



దరువు న్యూస్: అనంతపురం, అక్టోబర్ 19: అనంతపురం రాయల్ నగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఈడిగ భవన్‌లో ఈడిగ కులస్తులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం నగర మేయర్ అభ్యర్థి సి.రమేష్ ను ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఈడిగ కులస్తులందరూ పాల్గొని ఆయన విజయానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు పొందిన సి.రమేష్ కు మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి గారికి ఈడిగ కులస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని గౌరవిస్తూ, సి.రమేష్ ను భారీ మెజారిటీతో



గెలిపించేందుకు ఐక్యంగా కృషి చేస్తామని ఈడిగ కులస్తులు సంకల్పం వ్యక్తం చేశారు. కులసంఘం నాయకులు, కార్యకర్తలు ఆయన విజయానికి అండగా నిలుస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈడిగ కులస్తులు సి.రమేష్ ను పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతించి, ఆయన విజయానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు ఎస్పీ దసరా శుభాకాంక్షలు

- జిల్లా పోలీస్ కార్యాలయంలో సంప్రదాయబద్ధంగా ఆయుధ పూజ



పుట్టపర్తి, దరువు న్యూస్: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్, జిల్లా ప్రజలకు, మీడియా ప్రతినిధులకు, పోలీసు అధికారులు, సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తన సతీమణి ధరణ్యతో కలిసి సంప్రదాయబద్ధంగా ఆయుధ పూజ నిర్వహించారు. తొలుత దుర్గాదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం పోలీసు ఆయుధాగారంలోని ఆయుధాలకు, పోలీసు వాహనాలకు పూజలు చేశారు. విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని, జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అంకిత



సురానా, ఐపీఎస్, ఏఓ వేణుగోపాల్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ రాఘవన్, ఆర్ఐలు వలి, మహేష్, ఉమామహేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ఐ ప్రదీప్ సింగ్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించిన టి. రంగయ్య సస్పెండ్



అనంతపురం దరువు న్యూస్: పార్టీ రాజకీయ నిర్ణయాలకు, క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన తాడిపత్రి పట్టణానికి చెందిన టి. రంగయ్యను భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నుంచి సస్పెండ్ చేసినట్లు జిల్లా కార్యదర్శి వర్గం ప్రకటించింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పాలెం నారాయణస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా సీపీఐ పనిచేస్తోందని పాలెం నారాయణస్వామి పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీలోని ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ సిద్ధాంతాలు, విధానాలు, క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని, పార్టీ సభ్యత్వంలో కొనసాగుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటాన్ని ఉపేక్షించబోమని తెలిపారు. టి. రంగయ్యపై సస్పెన్షన్ నిర్ణయం నేపథ్యంలో ఇకపై ఆయన నిర్వహించే రాజకీయ కార్యక్రమాలకు సీపీఐకి ఎలాంటి సంబంధం ఉండదని పాలెం నారాయణస్వామి స్పష్టం చేశారు. పార్టీ విధానాలకు కట్టుబడి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే నాయకులు, కార్యకర్తలతో పార్టీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ పూర్తయినట్లు నగరపాలక కమిషనర్ తెలిపారు

దరువు న్యూస్ 19 : అనంతపురం నగరపాలక సంస్థ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -- 2026, మేయర్ పదవికి 29 నామినేషన్లు, 62 డివిజన్లకు 460 వచ్చిన నామినేషన్ల స్క్రూటినీ పూర్తి, 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026కు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ 16-10-2026 నుండి 18-10-2026 వరకు నిర్వహించబడింది. అనంతరం దాఖలైన నామినేషన్ల స్క్రూటినీ (పరిశీలన) ప్రక్రియను నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో భాగంగా అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో మేయర్ పదవికి 29 మంది అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటినీ చేయడం జరిగింది. అదేవిధంగా, నగరపాలక సంస్థ పరిధిలోని 62 డివిజన్లకు సంబంధించి మె-ుత్తం 460 నామినేషన్లు స్క్రూటినీ చేయడం జరిగింది.

మేయర్ పదవికి పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు

1. బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) -- 1
2. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) -- 4
3. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ -- 3
4. తెలుగుదేశం పార్టీ -- 1



5. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ --3
6. ఇతర పార్టీలు -- 4 (నవతరం పార్టీ -- 3, ఆమ్ ఆద్మీ పార్టీ -- 1)
7. స్వతంత్రులు -- 13

మొత్తం నామినేషన్లు : 29

62 డివిజన్లకు పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు

1. బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) -- 2
2. భారతీయ జనతా పార్టీ -- 14
3. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) -- 3
4. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) (సీపీఎం) -- 5



5. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ -- 3
6. తెలుగుదేశం పార్టీ -- 202
7. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ -- 173
8. జనసేన పార్టీ -- 26
9. స్వతంత్రులు -- 32

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026లో భాగంగా మేయర్ పదవికి 29, అలాగే 62 డివిజన్లకు సంబంధించి 460 నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ పూర్తయినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు వెల్లడించారు. నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియను అనంతపురం జిల్లా స్థానిక సంస్థల జనరల్ అబ్జర్వర్ బి.స్మరణ్ రాజ్, ఐ.ఏ.ఎస్ పరిశీలించారు.

అనంత సమక్షంలో వైసీపీలోకి చేరిన టీడీపీ మైనార్టీ నాయకుడు కె.ఎం. ముక్తియార్

అనంతపురం, అక్టోబర్ 19, దరువు న్యూస్ : అనంతపురం నగరంలోని టీడీపీ నుండి వైయస్సార్ సీపీ లోకి చేరికల పరంపర కొనసాగుతుంది. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని 14వ డివిజన్ బూత్ ప్రెసిడెంట్ కె.ఎం. ముక్తియార్ ఆయన అనుచరులు, కుటుంబసభ్యులతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరిని పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, అనంతపురం నగర మేయర్ అభ్యర్థి సీ. రమేష్ లు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.



ఈ సందర్భంగా కె.ఎం. ముక్తియార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు చేసింది శూన్యమని, జగన్మోహన్ రెడ్డి గారితోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమని చెప్పారు. కె.ఎం. ముక్తియార్ తో పాటు ఈడిగ రామకృష్ణ, జి. రాజ్ కుమార్, మాధవ, రాఘవ, బాషా, శర్మన్, సలీమ్, షఫీ, జావిద్, బాషా మధినా, ఎం.షఫీ, రియానా, నూర్ జహాన్, గౌసియా బి, లక్ష్మమ్మ, లతో పాటు పెద్ద ఎత్తున ముస్లిం మైనారిటీ లు చేరారు.

అనంతపురం లో ఏ డివిజన్ కు వెళ్లినా వైయస్సార్ సీపీ అభ్యర్థులకు బ్రహ్మరథం

దరువు న్యూస్: అనంతపురం, అక్టోబర్19 : రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న మున్సిపల్, స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామనే ఓటమి భయంతో కూటమి నేతలు ఎక్కడ చూసినా వైయస్సార్ సీపీ అభ్యర్థులపై దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారని పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. సోమవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీ టీడీపీ బూత్ కన్వీనర్ గాయత్రి తో పాటు 27,29 డివిజన్ లకు చెందిన పలు కుటుంబాలు ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్ ల సమక్షంలో వైయస్సార్ సీపీ లోకి చేరారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రశాంతతకు నిలయమైన అనంతపురం లో గత రెండున్నర సంవత్సరాలుగా దౌర్జన్యాలు, దోపిడీలు ఎక్కువైపోయాయన్నారు. రెవెన్యూ, పోలీస్ వ్యవస్థలను అడ్డుపెట్టుకుని సామాన్యుల ఆస్తులకు



రక్షణ లేకుండా చేస్తున్నారని విమర్శించారు. పేదల ఇల్లు, స్థలాలను లాక్కుంటున్నా పోలీస్ వ్యవస్థ ప్రేక్షక పాత్ర పోషిస్తుందని వాపోయాడు. పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యంను ఎమ్మెల్యే అనుచరులు బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటున్నారన్నారు. కూటమి ప్రజాప్రతినిధులు తీరుకు అనంతపురం నగర ప్రజలు విసిగిపోయారని, నగరంలోని ప్రతి డివిజన్లోనూ వైయస్సార్ సీపీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ తో పాటు 62 డివిజన్ లలో పోటీ చేస్తున్న వైయస్సార్ సీపీ కార్పొరేటర్లను గెలిపించాలనే దృఢ నిశ్చయంతో నగర ప్రజలు వున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి కంటే ఎక్కువ సంక్షేమం అందిస్తామంటూ సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చి సంక్షేమం పథకాలను అమలు చేయకపోగా నిత్యవసర సం-ుకుల ధరలు అమాంతంగా పెరిగిపోతున్నా ప్రభుత్వం నుండి సహాయక చర్యలు శూన్యమని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంపంగి రామంజీనేయులు, నాయకులు చిరంజీవి, గుజ్జల నారాయణ, సంపంగి రవి కుమార్, సర్దార్, తిరుపాలు, శశిధర్ రెడ్డి,విజయ్, మధు,శ్రీరాములు,హుస్సేన్,సాకే రామంజి నేయులు,నాగరాజు,ప్రభాకర్,దివాంజీ రావు, శివ శంకర, నారాయణ స్వామి,వెంకీ,ఆధామ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల చేతిలో కార్యకర్తలు బలిపశువులు కావద్దు - టీడీపీ నేత బీటెక్ రవి హెచ్చరిక



కడప అక్టోబర్ 19: స్థానిక సంస్థల నామినేషన్ల కేంద్రం వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్తతలు, పోలీసుల లాఠీచార్జి, బాష్పవాయువు ప్రయోగంపై తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పులివెందులలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ, సంస్కృతికి ప్రాధాన్యమిస్తుందని, తమకు ఎవరిపైనా వ్యక్తిగత ద్వేషాలు లేవని తెలిపారు. గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని పదవులు అనుభవించిన వైసీపీ నాయకులు నేడు కేవలం 11 స్థానాలకే పరిమితం కావాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. గత 40 ఏళ్లుగా టీడీపీ కార్యకర్తలు ఎన్నో అన్యాయాలను ఎదుర్కొంటూ, ఆస్తులు కోల్పోయినా పార్టీ జెండాను మోశారని గుర్తుచేశారు. తన ప్రాణం ఉన్నంతవరకు ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని, వారికి న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టం చేశారు. వైసీపీ కార్యకర్తలు ఎంపీ అవినాష్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల మాటలు నమ్మి రాజకీయ పావులుగా మారవద్దని, బలిపశువులు కావద్దని హెచ్చరించారు. వారి స్వార్థ రాజకీయాల కారణంగానే ప్రశాంతంగా ఉండే పులివెందులలో బాష్పవాయ-ువు ప్రయోగం, 560 మందికి పైగా కార్యకర్తలపై కేసుల నమోదు వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బీటెక్ రవి పిలుపునిచ్చారు.



అనంతపురం 'నగర అభివృద్ధే లక్ష్యం'

- బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి
- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం.. అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్దాం
- గత వైసీపీ ప్రభుత్వంలో నగరంలో చేసిన అభివృద్ధి అందరికీ తెలిసిందే..
- కూటమి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెబుదాం..
- నవోదయ కాలనీలో 50 కుటుంబాలు వైసీపీలో చేరిక
- పలువురు నేతలని కలిసిన వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్

అనంతపురం, అక్టోబర్ 19, దరువు న్యూస్ :

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ స్థానానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ రమేష్ గౌడ్, నగర అభివృద్ధినే తన ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. నగరంలోని సమస్యలను పరిష్కరించడానికి, అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ప్రజలు వైసీపీకి పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వా లని ఆయన కోరారు.

బీసీ బిడ్డగా ప్రజల ముందుకు : తాను బీసీ బిడ్డగా ప్రజల ముందుకు వస్తున్నానని, మీ ఆశీర్వాదం, విశ్వాసం తనకు అత్యంత ముఖ్యమని రమేష్‌గౌడ్ అన్నారు. పార్టీ అధి ష్ఠానం తనపై నిర్ణయించిన నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపి, మేయర్‌గా ఎన్నికైతే అందరి కోసం పనిచేస్తానని ప్రకటించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు : ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే నగర అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లవచ్చని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. నగరంలోని 62 డివిజన్లలో వైసీపీ విజయం సాధించ డమే తమ లక్ష్యమని, దీని ద్వారా ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వ అభివృద్ధిని గుర్తుచేస్తూ : గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అనంతపురం నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసిందేనని రమేష్ గౌడ్ అన్నారు. ఆ అనుభవంతోనే వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే నగరానికి మరింత సమగ్రమైన అభివృద్ధి అందుతుందని ఆయన విశ్వసిస్తున్నారు.

పలువురి మద్దతు : రమేష్ గౌడ్ అభ్యర్థిత్వానికి మద్దతుగా పలువురు నేతలు, కార్యకర్తలు ముందుకు వచ్చారు. అలాగే విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కూడా ఆయన విజయానికి పూర్తి మద్దతు ప్రకటించారు. మేయర్ స్థానానికి ఈసారి తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నిక జరుగుతుండగా, వైసీపీ తరపున బీసీ రమేష్ గౌడ్ పోటీ చేస్తున్నారు. నామినేషన్ దాఖలు చేసిన తర్వాత ఆయన ప్రచారాన్ని మరింత తీవ్రంగా కొనసాగిస్తున్నారు.

రమేష్ గౌడ్‌కు ఎర్రిస్వామి రెడ్డి ఆత్మీయ పలకరింపు



అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ పీఠానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిట్టూరు (బీసీ) రమేష్ గౌడ్, సీనియర్ నాయకుడు ఆలూరు ఎర్రిస్వామి రెడ్డిని వారి నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురూ ఆత్మీయంగా పలకరించుకుని, అనంతపురం నగర అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. నగరంలో నీటి సమస్యలు, రోడ్ల నాణ్యత, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, యువత, మహిళల సంక్షేమం వంటి ప్రజా సమస్యలపై రమేష్ గౌడ్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. మేయర్‌గా ఎన్నికైతే అనంతపురం నగరాన్ని అందమైన, పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన నగరంగా మార్చడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎర్రిస్వామి రెడ్డి రమేష్ గౌడ్ అభ్యర్థిత్వాన్ని స్వాగతించి, ప్రజల కోసం నిస్వార్థ సేవ చేయాలని సూచించారు. నగర ప్రజల అవసరాలను దగ్గరగా గమనించి, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని ఆయన సలహా ఇచ్చారు.

మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌కు వైసీపీ నాయకుల మద్దతు



అనంతపురం నగర పాలక సంస్థ వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌ను పలువురు వైఎస్సార్సీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా వారు మేయర్ అభ్యర్థి విజయానికి తమవంతు కృషి చేస్తామని, పార్టీ విజయం కోసం సమష్టిగా పనిచేస్తామని ప్రకటించారు. మేయర్ అభ్యర్థిగా రమేష్ గౌడ్‌కు లభించిన అవకాశం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న నగర పాలక సంస్థ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి విజయం సాధించేలా అందరూ కలిసి పనిచేయాలని వారు పిలుపు నిచ్చారు. మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో అనంతపురం నగరానికి అవసరమైన అభివృద్ధి చర్యలు చేపడతానని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతా ప్రాతి పదికన పరిష్కరించడం, నగరాభివృద్ధికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన లక్ష్యమని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మేయర్ అభ్య ర్థికి అభినందనలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ కార్యకర్తలు చురు కుగా పాల్గొని, ప్రజలకు పార్టీ అభిప్రాయాలను విశ్వసనీయంగా చేర్చాలని కోరారు. వైఎస్సార్సీపీ నాయకత్వం ఆదేశాల మేరకు అందరూ ఐక్యంగా నిలిచి పనిచేస్తారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రమేష్ గౌడ్‌కు స్థానిక నాయకుల ఆత్మీయ సమావేశం





అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, ప్రసన్నాయనపల్లి మాజీ సర్పంచ్ మహానందరెడ్డి, ఇండియన్ డ్రైవిం గ్ స్కూల్ బాబు, వారి మిత్ర బృందాన్ని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధి, ప్రజల సమస్యలు, స్థానిక అవసరాలపై విస్తృతంగా చర్చించారు. మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. నగరంలోని ప్రజల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి పరి ష్కరించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. నగరాభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సహకారం, స్థానిక నాయకుల మద్దతు అవ సరమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న మహానంద రెడ్డి, బాబు, వారి మిత్రబృందం రమేష్ గౌడ్ నాయకత్వానికి పూర్తి మద్దతును ప్రకటించారు. నగర ప్రజల అభివృద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిపాలనా సమస్యల పరిష్కారం కోసం కలిసి పనిచేస్తామని వారు తెలిపారు. అనంతపురం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయ డం, ప్రజలకు సమస్యారహిత పరిపాలన అందించడంపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా అందరూ అభిప్రాయపడ్డారు. ఈ ఆత్మీయ సమావేశం స్థానిక నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసింది.

బీజేపీ నేత విక్రమ్‌ను కలిసిన రమేష్ గౌడ్



అనంతపురం నగర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి చిట్టూరు రమేష్ గౌడ్ భారతీయ జనతా పార్టీ నేత డాక్టర్ విక్రమ్‌ని సోమవారం మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఇరువురి మధ్య ఆత్మీయ చర్చలు జరిగాయి. ఈ భేటీలో అనంతపురం నగరాభివృద్ధి, ప్రజల సమ స్యలు, పరిపాలనా అవసరాలపై విస్తృతంగా చర్చించారు. మేయర్ అభ్యర్థిగా రమేష్ గౌడ్ అభ్యర్థిత్వానికి డాక్టర్ విక్రమ్ సానుకూలంగా స్పందించడం జరిగింది. నగరంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి, సేవా కార్యక్ర మాలకు కలిసి పనిచేస్తామని ఇరువురూ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం నగర సమస్యలను పరిష్కరించడానికి ప్రజల సహ కారం అవసరమని రమేష్ గౌడ్ తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను ప్రజలకు అండగా నిలిచి, నగరాభివృద్ధికి కృషి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.

అమ్మవారి ఆశీస్సులు పొందిన రమేష్ గౌడ్




నగరంలోని 4వ రోడ్డు నడిమివంక సమీపంలో ఉన్న శ్రీ గంగాభవాని దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించి, దివ్య ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వడ్డే గోపాల్, వాసగిరి నాగరాయల్, కురవ భార్గవ్ తదితరులు మేయర్ అభ్యర్థితో కలిసి పాల్గొన్నారు. అందరూ అమ్మవారి ఎదుట ప్రత్యేక పూజలు చేసి, నగర ప్రజల సంక్షేమం, పార్టీ విజయం కోసం ప్రార్థనలు చేశారు. వైసీపీ మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో అనంతపురం నగర అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే పరిపాలన అందించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మేయర్ అభ్యర్థికి ఆత్మీయ సంతోషం తెలిపారు.

వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌కు సీనియర్ నేతల ఆశీర్వాదం



అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ స్థానానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ గౌడ్ పార్టీ సీనియర్ నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎంపీపీ వీరారెడ్డి, మాజీ ఏపీఎస్ఐడీసీ రాష్ట్ర చైర్మన్ నల్లపరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుబ్బారెడ్డిని కలిసి వారి ఆశీర్వాదాలు అడిగారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల పరిస్థితి, పార్టీ బలోపేతం, విజయానికి అవసరమైన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. మేయర్ అభ్యర్థిగా తనకు అండగా నిలిచి, పార్టీ విజయానికి తోడ్పడాలని రమేష్ గౌడ్ వారిని విజ్ఞప్తి చేశారు. సీనియర్ నేతలు రమేష్ గౌడ్ అభ్యర్థిత్వానికి సానుకూలంగా స్పందించారు. అనంతపురం నగర అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అతను చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ఎన్నికల్లో పార్టీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రమేష్ గౌడ్ ఎంపికతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగిందని, అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలు ఏకమై పనిచేయాలని వారు అభిప్రాయపడ్డారు. అనంతపురం నగరంలోని 62 డివిజన్లలో పార్టీకి విజయం సాధించడమే లక్ష్యమని రమేష్ గౌడ్ తెలిపారు. నగర ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించడమే తన లక్ష్యమని ఆయన వ్యక్తం చేశారు. అనంతపురం అభివృద్ధే లక్ష్యం, ప్రజాసేవే ధ్యేయం అని పేర్కొన్న రమేష్ గౌడ్, తమకు అండగా నిలిచి మేయర్‌గా గెలిపించాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు.

చవ్వా రాజశేఖర్ రెడ్డిని కలిసిన రమేష్ గౌడ్



అనంతపురం నగర పాలక సంస్థ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) చవ్వా రాజశేఖర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై ఇరువురూ సుదీర్ఘం గా చర్చించారు. ఈ భేటీలో మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ తనకు ఆశీ స్సులు అందించాలని, ఎన్నికల్లో విజయం సాధించేందుకు సహక రించి, పార్టీ విజయానికి తమ వంతు కృషి చేయాలని చవ్వా రాజ శేఖర్ రెడ్డిని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, సీనియర్ నేతలను కలుస్తూ రమేష్ గౌడ్ ముందుకు సాగుతున్నారు. ఎన్నికల్లో పార్టీ శ్రేణుల సమన్వయం, ప్రజలతో మమేకం కావడం, నగర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. నగర అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని రమేష్ గౌడ్ పేర్కొన్నారు.


నవోదయ కాలనీలో 50 కుటుంబాలు వైసీపీలో చేరిక



నగరంలోని 27, 29 డివిజన్ల పరిధిలోని నవోదయ కాలనీకి చెందిన ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాయత్రి నేతృత్వంలో మొత్తం 50 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వారు పార్టీ కంచంలో చేరారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి చిట్టూరు రమేష్ గౌడ్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి తోపాటు పార్టీ నేతలు పాల్గొని కొత్తగా చేరిన వారిని స్వాగతించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు వైసీపీ విధానాలు, నాయకత్వం పట్ల నమ్మకంతో పార్టీలో చేరుతున్నారని అన్నారు. కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి తోడ్పడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాయత్రి మాట్లాడుతూ.. తమ కాలనీ ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం చేసిన సేవలు గుర్తుంచుకుని వారు పార్టీలో చేరుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ అభ్యర్థి చిట్టూరు రమేష్ గౌడ్, పార్టీ నేతలు కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు అందజేసి ఘనంగా స్వాగతించారు.

రక్తదానం ద్వారా ప్రాణాలు రక్షించవచ్చు

- 107వ సారి రక్తదానం చేసిన పీటర్ విజయ్



పామిడి, అక్టోబర్ 19, దరువు న్యూస్ :

అనంతపురం సాయినగర్‌లోని శ్రీనిత వాలంటీర్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో సోమవారం అబ్దుల్ కలాం స్వచ్ఛందసేవా సంస్థ అధినేత, సామాజికవేత్త బి.పీటర్ విజయ్ 107వ సారి రక్తదానం చేశారు. ఈ మానవతా సేవకు శ్రీనిత ఆర్గనైజర్ మణి ప్రత్యేక అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ.. రక్తం అవసరమైన రోగుల కు, గర్భిణీ స్త్రీలకు, ప్రాణాంతక పరిస్థితుల్లో ఉన్నవారికి సకాలంలో రక్త దానం చేయడం ఒక ప్రాణాన్ని రక్షించడమేనని అన్నారు. 'రక్తదాతలే ప్రాణదాతలు' అని పేర్కొంటూ, ఇలాంటి సేవామూర్తులు సమాజంలో మరింత వర్ధిల్లాలని, వారి కుటుంబాలు ఆరోగ్యంగా, సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. బి.పీటర్ విజయ్ నిరంతర సేవా నిబద్ధత, యువ తంద రికీ రక్తదానం పట్ల ప్రేరణగా నిలుస్తుందని శ్రీనిత వాలంటీర్ బ్లడ్ డోనర్స్ ప్రతినిధులు తెలిపారు. రక్తం అవసరమైన వారికి సకాలంలో అందించడం ద్వారా అనేక కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్న ఇలాంటి సేవకు సమాజం తగిన గౌరవం ఇవ్వాలని వారు కోరారు. రక్తదానం ద్వారా ప్రాణాలు రక్షించడమే అత్యున్నత మానవసేవ అని వారు స్పష్టం చేశారు.

లయన్స్ క్లబ్ అధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు, మెగా వైద్య శిబిరం

పామిడి, అక్టోబర్ 19, దరువు న్యూస్ :

పామిడి లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు, మెగా వైద్య శిబిరం ఈనెల 25వ తేదీ ఆదివా రం పట్టణంలోని వాసవి కళ్యాణ మండ పంలో నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతి నిధులు ప్రకటించారు. ఈ కార్యక్ర మంలో బెంగళూరుకు చెందిన శంకర కంటి ఆసుపత్రి వారు పాల్గొంటారు. కంటి సమస్యలు ఉన్నవారు, దృష్టి లోపం లేదా కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారు ఈ ఉచిత అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ వారు కోరారు. లయన్స్ క్లబ్స్ ఇటీవల వివిధ ప్రాంతాల్లో ఉచిత కంటి పరీక్షలు, కళ్లద్దాలు, మందులు, శస్త్రచికిత్సల కోసం శిబిరాలు నిర్వహిస్తున్నాయి. శిబిరంలో పాల్గొనాల్సిన వారు తమ ఆధార్ కార్డు, గత వైద్య రిపోర్టులు లేదా కంటి మందు లు ఉంటే వాటిని తీసుకురావడం మంచి ది. వైద్యుల పరీక్ష తర్వాత ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించి, తదుపరి చికిత్స ఏర్పాట్లు చేస్తారని తెలిపారు.

రాయల్ నగర్‌లో చిట్టూరి రమేష్ గౌడ్‌కు..

ఈడిగ కులస్తుల ఘన స్వాగతం





అనంతపురం, అక్టోబర్ 19, దరువు న్యూస్ :

అనంతపురం రాయల్ నగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఈడిగ భవన్‌లో ఈడిగ కులస్తులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం నగర మేయర్ అభ్యర్థి చిట్టూరి రమేష్ గౌడ్‌ను ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఈడిగ కులస్తులందరూ పాల్గొని ఆయన విజయానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు పొందిన రమేష్ గౌడ్‌కు మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి ఈడిగ కులస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని గౌరవిస్తూ, చిట్టూరి రమేష్ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు ఐక్యంగా కృషి చేస్తామని ఈడిగ కులస్తులు సంకల్పం వ్యక్తం చేశారు. కులసంఘం నాయకులు, కార్యకర్తలు ఆయన విజయానికి అండగా నిలుస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈడిగ కులస్తులు రమేష్ గౌడ్‌ను పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతించి, ఆయన విజయానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

వాసవి అమ్మవారికి పంచలోహ పాదపీఠం సమర్పణ



పామిడి, అక్టోబర్ 19, దరువు న్యూస్ :

పామిడి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి రాకెట్ల గ్రామానికి చెందిన రాచమడుగు వెంకప్ప, మీనా కుమారి దంపతులు సోమవారం పంచలోహ పాదపీఠాన్ని భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అమ్మవారిపై తమకున్న భక్తి విశ్వాసాలకు ప్రతీకగా దంపతులు ఈ పాదపీఠాన్ని సమర్పించడం విశేషం. దైవ సేవలో భాగంగా అమ్మవారికి కానుకను అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. హిందూ సంప్రదాయంలో దేవతామూర్తులకు భక్తిపూర్వకంగా కానుకలు సమర్పించడం ఆధ్యాత్మిక విశ్వాసానికి, దైవానురక్తికి ప్రతీకగా నిలుస్తుంది. శ్రీ వాసవి కన్యకా పరమే శ్వరి అమ్మవారి కృపాకటాక్షాలు తమ కుటుంబంతోపాటు సమస్త ప్రజలపై ఉండాలని దంపతులు ఆకాంక్షించారు. అమ్మవారికి పంచలోహ పాదపీఠం సమర్పించిన రాచమడుగు వెంకప్ప, మీనా కుమారి దంపతుల భక్తిని పలువురు అభినందించారు.

Editor, Prblished and Owned by YENUMULA KULLAYAPPA, Published for D.No. 5-76, Bhanukota, Sri Satya Sai - 515621, Printed from Jai Sriram Publications D.No. 1-3-241, Rangaswamy nagar, Ananthapuramu 515001, EDITOR : YENUMULA KULLAYAPPA Mobile : 94940 39030.